నానీనే చూస్తున్న ఆ యువకుడు నమ్మశక్యం కానట్టు నోరు తెరుచుకుని వుండిపోయాడు.

ఆ యువకుడు ఎవరో కాదు

హోం మినిస్టర్ అనుచరుడు హరి!

"వీడు.... వీడిక్కడికెలా వచ్చాడు" ఆశ్చర్యంగా అన్నాడు హరి...."అమ్మా! నేనిలా పోలీసులచేత వెంటాడబడుతున్నది వీడికోసమే. వీడ్ని......"

"తాతయ్యా!" భయంతో కాశీనాధశాస్త్రిని చుట్టుకుపోయాడు నానీ. "అంకుల్ మంచోడు కాదు.... నన్ను చంపేస్తాడు"

ఇద్దరి మాటలు అర్థంకాని కాశీనాథశాస్త్రి, పేరిందేవి ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

"నాన్నా.... నానీగాణ్ణి నన్ను తీసుకెళ్లనివ్వండి... వీడ్నేదో చేశానని పోలీసులు నన్ను తరుముతున్నారు" రొప్పుతున్నాడు హరి "నన్ను నమ్మండి నాన్నా.... నన్ను కాపాడగలిగేది వీడొక్కడే" రెండడుగులు ముందుకేశాడు.

"వద్దు తాతయ్యా!.... అంతా అబద్ధమన్న మాట" తన్నెక్కడ హరి కిచ్చేస్తారోనన్న అనుమానంతో నానీ ఏడ్చేస్తున్నాడు "ఇంకో అమ్మలేదూ అనసూయ..... పిస్తోలంటారే... దానితో కాల్చేశాడు.... నేను పారిపోయానన్నమాట. ఎందుకంటే నన్ను చంపాలనుకున్న డన్నమాట.... అప్పుడు రాందేవ్ అంకుల్‌ని కూడాను..... మరేమో ఇపుడు నన్నన్నమాట..." చాలా చెప్పాలనుకున్నాడు. విడమరిచి అంతా వివరించాలనుకున్నాడు. కాని భయంతో తొట్రుపడిపోతున్నాడు.... "తాతయ్యా.... నన్ను నీ దగ్గరే వుండనియ్యి తాతయ్యా లేకపోతే నన్ను చంపేస్తాడు తాతయ్యా."

"నాన్నా వ్యవధిలేదు"

"పోలీసులు ఏ క్షణంలోనైనా ఇక్కడికి రావచ్చు."

"రానియ్ రా" అపుడు పెదవి విప్పాడు కాశీనాథశాస్త్రి "నానీని నువ్వేదో చేశావన్న అనుమానంతో పోలీసులు వెంటాడటమే నిజమైతే నానీని ఇక్కడే పోలీసులకి అప్పచెబుతాం."

" నీకు తెలీదు నాన్నా! నీకెలా చెప్పాలో అర్థం కావడంలేదు" హరి అసహనాన్ని ప్రదర్శించాడు "ఇప్పుడు నానీని చంపాలని పోలీసుల్లోని కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు.....

అదంతా ఓ పథకం నాన్నా..... పొరపాటున నానీ డి.ఎస్పీ. సుందర్ కళ్ళబడితే ఇక బ్రతకడు. అప్పుడు నేనూ నేరస్థుడిగానే మిగిలిపోతాను."

"ఏంట్రా.... పోలీసులేమిటి, నానీని చంపాలనుకోవడమేంటి? నోరు లేని పసికందు ఎవరికి హాని చేశాడని....." ఆందోళనగా అన్నాడు కాశీనాథశాస్త్రి.

"అయ్యో.... మీ కెలా చెప్పాలో అర్థం కావడంలేదు. రేపు..నానీని డి.ఎస్పీ. సుందర్‌కి కాక

హైద్రాబాదు నుంచి ప్రత్యేకంగా వచ్చిన డి.జి.పి.కి అప్పజెప్పి అప్పుడు జరిగింది మీకు వివరంగా చెబుతాను నాన్నా.... నానీ ఇక్కడుండటం మా ఇద్దరికీ ప్రమాదమే....." నానీని దగ్గరికి తీసుకోబోతుంటే కాశీనాథశాస్త్రి కాళ్ళను చుట్టేశాడు నానీ.

"తాతయ్యా..... అన్నీ దొంగబద్ధాలు.... నన్ను చంపేస్తాడు తాతయ్యా... నన్ను నీ దగ్గరే వుంచేయ్ తాతయ్యా..... నేను నిజం చెబుతున్నా తాతయ్యా...."
కుదిపేస్తున్నాడు.

కాశీనాథశాస్త్రి ఏదీ చెప్పలేకపోతున్నాడు.

పేరిందేవి నానీని చేరింది నెమ్మదిగా "పిచ్చి తండ్రీ -హరి నా కొడుకురా. -చెడిపోయిన వాడేమోకాని చెడ్డవాడు కాదు -నిన్నేం చేయడు వెళ్ళు."

నానీ గుండె గుభేలుమంది "అది కాదు బామ్మా!"

"నా మాటినమ్మా.... వెళ్ళు...." నచ్చచెబుతూ నానీని బలవంతంగా దగ్గరకు లాక్కుని హరితో అంది "జాగ్రత్తగా తీసుకెళ్ళి క్షేమంగా తీసుకురా."

నానీ ఏడుపు ఉధృతమైపోయింది.

కాశీనాథశాస్త్రిని, పేరిందేవిని మార్చి మార్చి చూస్తూ చేతులు జోడించాడు "నా మాట నమ్మరేం తాతయ్యా- ఇంకో గంటలో చచ్చిపోతున్నానన్నమాట -ఒట్టు.... బామ్మా -ఇందాక బువ్వ తినిపించినప్పుడు నాన్నమ్మకన్నా మంచి బామ్మవే అనుకున్నాను కదా-".

జవాబులేదు ఒకరి దగ్గర్నించి.... హరి అప్పటికే నానీని ఎత్తుకున్నాడు -టక్కున ఏడుపు ఆపేశాడు.

నానీకి తెలిసిపోయింది
ఇక తనని రక్షించే దేవుళ్ళిక్కడ లేరని.

హరి తీసుకుపోతుంటే నానీ అన్నాడు కాశీనాథశాస్త్రితో "నువ్వు చెడ్డ తాతయ్యవి- ఆ!"

కాశీనాథశాస్త్రి గుండె కలుక్కుమంది.

కాని ఏమని చెప్పగలడు.

ఎంత చెడ్డా హరి తన కొడుకాయే.

* * * *

అర్థరాత్రి దాటింది.

ఇప్పటికే పూర్తిగా సమస్యల్లో ఇరుక్కుపోయిన హోం మినిష్టర్ అప్పారావు ఇప్పుడు సమస్యల గురించి ఆలోచించడం లేదు.

చాలా తాపీగా మందు సేవిస్తున్నాడు, అతనికి ఓ గంట క్రితమే తెలిసింది డి.యస్.పి. సుందర్ హరిని కస్టడీలోకి తీసుకోలేక పోవడంతో సస్పెండ్ చేయబడ్డాడు.

విస్కీని డైల్యూట్ చేయాలనిపించలేదు. బాటిల్‌తో గడ గడ తాగేశాడు.

కసిగా లేచాడు. ఈ రాత్రి కాళరాత్రిగా మారనీ , కాని ఆ యశస్వి గాడ్ని సాధించాలి. తూలుకుంటూ గెస్టుహౌస్‌లోని ఓ మారుమూల గది దగ్గరికి నడిచాడు.

కిటికీలోనుంచి చూస్తే... హరిత నిద్రపోవడం లేదు. మోకాళ్లపై తల పెట్టుక్కూర్చుని వుంది. అలా కూర్చున్న హరిత భుజాల క్రింది సందులోనుంచి కనిపిస్తున్న ఎత్తులు కోరికను ఉధృతం చేస్తున్నాయి. అప్పారావు అంతవరకూ జీవితంలో చాలా రకాల అనుభవాల్ని చూశాడు. ఇంతవరకూ లేనిది ఇష్టపడని అమ్మాయిని బలవంతంగా అనుభవించే అనుభవ మొక్కటే.

అదీ ఈ రోజు పూర్తి చేయబోతున్నాడు.

ఒంటి ఎత్తుపల్లాలేకాదు మాట పెళుసుతనం కూడా. కాంక్ష రేపేట్టుండే యవ్వనం జుర్రేసుకోవాలి.

తలుపు కిర్రుమన్న చప్పుడుతో
హరిత తల పైకెత్తింది.

అప్పటికే లోపలికి అడుగు పెట్టిన అప్పారావు "పొద్దుట్నుంచీ పచ్చి మంచినీళ్ళు ముట్టుకోనంటున్నావటగా" అన్నాడు తోడేలులా నవ్వుతూ "మరేమ్లేదు. మరీ ఆకలిగా వుంటే ఇప్పుడు ఒళ్లంతా పచ్చిపుండై పోతుంది."

"అంత మగాడివా" ఉక్రోషంగా అంది.

"ఏం-మగతనం నీ యశస్వి ఒక్కడి సొత్తే అనుకున్నావా. కొంచెం వయసు ముదిరినా ఆడదాన్ని ఎలా అదరగొట్టాలో నాకు బాగా తెలుసు" రెండడుగులు ముందుకేశాడు.
రొప్పుతూ నిలబడ్డ ఆమె ఎత్తుల్ని కొలిచే ప్రయత్నంగా సమీపంగా నడిచాడు
"చూడమ్మాయ్.... నా గురించి తెలిసిన నువ్వు ఈ పాటికి నా మగతనం గురించి వినే వుంటావు కాబట్టి మర్యాదగా ఒప్పేసుకో.... ఎందుకంటే సుఖంగా అంతా జరిగిపోతుంది. లేదూ అనుకో... ఆపరేషన్ థియేటర్‌లో డాక్టర్‌కి సర్జరీలో సహాయపడినట్టు నా మనుషుల్ని పిలవాల్సి వుంటుంది" వున్నట్టుండి ఆమె చేతినందుకున్నాడు అప్పారావు.

సరిగ్గా అదే సమయంలో...

యశస్వితో మాట్లాడుతూ కూర్చున్న రామసూరి ఎవరన్నట్టుగా చూశాడు.

"నా పేరు మన్మధరావు. చనిపోయిన రాందేవ్‌కి స్నేహితుడ్ని. నానీ అనబడే ఆ పసికందుని ఒకనాడు కలిసిన ఓ రచయితని" అన్నాడు రొప్పుతూ.

ఆ విషయం చెప్పడానికి అంత రాత్రివేళ ఎందుకొచ్చాడూ అని ఆలోచించలేదు రామసూరి. ఓ బలమయిన కారణముంటే తప్ప వచ్చుండడు అని అర్థం కావడంతో "చెప్పండి" అన్నాడు సాలోచనగా కూర్చోమని సంజ్ఞ చేస్తూ.

"పత్రికలో రాందేవ్ చనిపోయిన దగ్గర్నుంచీ మీరు రాస్తున్న ప్రతి విషయాన్ని

క్షుణ్ణంగా చదువుతున్న నేను నాకున్న సహజమైన ఉత్సాహంతో నానీ కథని ఓ నవల్లాగా ప్లాన్ చేయాలనుకున్నాను. దానికి కావల్సిన సమాచారాన్ని సేకరించడం మొదలుపెట్టాను. దానికి నేను పోలీసుల సహాయాన్ని కోరలేదు" ఓ క్షణం ఆగాడు అలసట తీర్చుకోవడాన్ని కన్నట్టుగా "నాకు స్పష్టంగా బోధపడింది ఇక్కడ కొందరు పోలీస్ ఆఫీసర్లే హోం మినిష్టర్‌కి సహకరిస్తున్న విషయం. అందుకే నా ఇన్వెస్టిగేషన్ మరో
మార్గంలో ప్రారంభించాను. నా పరిశీలనకి ముఖ్యంగా కొన్ని రెస్టారెంట్స్‌ని ఎన్నుకున్నాను. నాకు తెలుసు అప్పారావు అనుచరులనిపించుకునే మనుషులు చేరేది
అక్కడేనని. అలా నాలుగు రోజులపాటు నేనూ కస్టమర్‌లా రెస్టారెంట్ కి వెళుతూ ఒక వ్యక్తితో స్నేహాన్ని పెంచుకున్నాను. ఈ రోజు బాగా తాగించాను. నేను తాగుతున్నట్టు నటిస్తూ ఒక స్టేజీలో తనను తాను మరిచిపోయిన ఆ వ్యక్తి నేను బాగా రెచ్చగొట్టేసరికి చెప్పాడు హరిత హోం మినిష్టర్ గెస్ట్ హౌస్‌లో బంధించబడి వుందని....."

ముందు నమ్మశక్యం కాలేదు రామసూరికి.

హరితని హోమ్ మినిష్టరే కిడ్నాప్
చేయించినట్టు తెలుసు కాని అతడంత అవివేకంగా రెస్ట్‌హౌస్‌లోనే బంధిస్తాడని వూహించలేక పోయాడు.

"ఆ వ్యక్తి హరికి సంబంధించిన నలుగురిలో ఒకడా?" యశస్వి అడిగాడు.

"కాదు" ఠక్కున జవాబు చెప్పాడతను "అప్పారావుకీ, హరికీ ఇపుడు సయోధ్య లేదట. కాబట్టే హరి మనుషుల్ని కాక మరో ముఠా సహాయం తీసుకున్నాడు. హరితని కిడ్నాప్ చేసిందీ వాళ్లే. నా అంచనా తప్పు కాకపోతే హరికి హరిత కిడ్నాప్ సంగతి ఇప్పటిదాకా తెలీదు".

రామసూరి నిర్లిప్తంగా చూసాడు. తన ఎనాల్సిస్ తప్పు కాలేదు. అంత:కలహాలు మొదలయ్యాయి. దాని పర్యవసానమే డి.ఎస్.పి. సుందర్
సస్పెన్షన్ కూడా, అనధికారికంగా బర్తరఫ్ కాబడిన హోమ్ మినిష్టర్ అప్పారావు ఇప్పుడెవర్నీ రక్షించే స్థితిలో లేడు. కాబట్టి వర్గం చీలిపోయింది. ఎవరికి వాళ్ళే తమని తాము కాపాడుకోవల్సిన స్థితిలో మిగిలిపోయారు.

"మరి నానీ సంగతి ఏమన్నా తెలిసిందా?"

తల అడ్డంగా వూపాడు మన్మధరావు "నానీ యశస్విగారి దగ్గర వున్నాడన్నది వాళ్ల అనుమానంలో ఓ భాగం తప్ప అది పూర్తిగా నమ్మడంలేదు. యశస్వి యిచ్చిన గడువు పూర్తయింది. పైగా అప్పారావు పరిస్థితి విషమించడంతో అతను మానసికంగా చాలా దెబ్బ తిన్నాడటా. ఈ రాత్రికే..." అన్నాడు మన్మధరావు సందిగ్ధంగా.

"ఈ రాత్రికా...." రెట్టించాడు రామసూరి ఉద్వేగంగా.

"రేపో మాపో ఇక జైలు తప్పదనుకుంటున్న అప్పారావు ఈ రాత్రికి హరితని....

పూర్తిగా అన్యాయం చేసి చంపి యశస్వి గారిపై ఓ రాక్షసమైన గెలుపుకోసం ఆలోచిస్తున్నాడు.”
రామ్మూర్తి అతను చెప్పింది యధావిధంగా అవుననుకోలేదు. ప్రతిమాటనీ విశ్లేషించి ఆలోచించాడు.

ఇది అసంభవం కాదనుకుంటూ పక్కకి చూశాడు.

యశస్వి లేడక్కడ.

“డామిట్” రామసూరి కంగారుపడ్డాడు “ఎక్కడికి వెళ్లాడు? ఇద్దరు ప్రత్యర్థులున్న యశస్వి ఒంటరిగా ఏం సాధించగల ననుకుంటున్నాడు. మైగాడ్!
ఇప్పుడేం జరగబోతూంది?”

రామసూరి అంచనా తప్పుకాలేదు.

యశస్వి రోడ్డుపైకి వచ్చిన అయిదు నిముషాలలో వేగంగా వచ్చి ఒక టేక్సీ అతడి సమీపంలో ఆగింది.

అతడు జరుగుతున్నదేమిటో ఆలోచించే లోగానే ఆ నీరవ నిశీధిలో యశస్వి గొంతునుంచి ఒక ఆర్తనాదం సన్నగా వెలుపడింది.

అతడూహించ లేకపోయాడు. తనను బంధించిన ముఠా ఎవరిదన్నదీ.

* * * *

గదిలో ఒక మూల నేలకి కరుచుకుని పడి వున్న నాని చెంప ఎర్రగా కందిపోయింది.

“చెప్పు, ఆ ఫిల్మురోల్ ఎక్కడ పెట్టావు?” హరి నిగ్గదీస్తున్నాడు.
హరి దాని ఆధారంగానే అప్పారావుపై కక్ష తీర్చుకోవాలని ఇందాకట్నుంచి నానీని హింస పెడుతున్నాడు.

“చెప్పరా” మరోసారి గూబ గుయ్యిమనిపించాడు.

నానీ పెదవి విప్పలేదు అబద్ధం ఆడ్డం తెలీని నానీకి నిజమొక్కటే సాధ్యమయిన నానీకి తెలిసిపోయింది తను ఎక్కడ దాచింది చెప్పిన మరుక్షణమే అదే తనకి చివరి క్షణమవుతుందని.

అందుకే గుడ్ల నీళ్లు కక్కుంటున్నాడు తప్ప జవాబు చెప్పడం లేదు.

“ర్రేయ్!” ఈ సారి హరి కాలు నానీ డొక్కలో తాకింది.

“అ....మ్మా” నానీ మూలిగాడు కడుపు పట్టుకుని.
హరి సహనం
నశించిపోతోంది.

నానీ ఒళ్ళు చిట్లిపోతూంది.

“చెప్పరా” నానీ మెడ పట్టుకుని పైకిలేపాడు హరి.

నానీ అప్పుడు నోరు తెరిచాడు “అంకుల్...

రక్తమొస్తోంది!"

హరికి తెలీని ఓ సత్యాన్ని తను కనుక్కున్నట్టు విస్మయంగా తెలియచేశాడు.

నేలపైకి విసిరాడు నానీని "ర్రేయ్! నువ్వు ఆ రోల్ ఎక్కడుందో చెప్పకపోతే రక్తం పీల్చేయడమే కాదు. నీ ఒంటిని ముక్కలు చేస్తాను."

"వద్దంకుల్..... అపుడయితే చచ్చిపోతానన్నమాట" "మరేమో... నేను చిన్న పిల్లాడిన్గా అందుకే ఇంత గట్టిగా కొట్టకూడదు."

"నువ్వు పిల్లాడివి కాదురా పిడుగువిరా! అందుకే అర్జెంట్‌గా చెప్పు ఆ రీలెక్కడుందో" నానీ మెడని పట్టుకున్నాడు

.

ఇప్పుడు నానీ ఏడవటం లేదు. ఒళ్ళంతా నొప్పులతో నిద్రొస్తున్నట్లుగా వుంది. బాధగా రెప్పలు వాల్చేస్తున్నాడు.

అప్పుడు ఓ వ్యక్తి లోపలకు దూసుకొచ్చాడు. నానీని విడిచిపెట్టకుండానే విన్నాడంతా హరి.

"అంటే...." సాలోచనగా చూశాడు "హరితని వాడు కిడ్నాప్ చేశాడన్నమాట"

"ఇందాక రెస్టారెంట్‌లో అప్పారావు దగ్గరుండే దామోదర్ తాగి ఎవరితోనో అంటుంటే విన్నాను" ఇదంతా చెబుతున్న హరి అనుచరుడికి తెలీదు దామోదర్ చెబుతున్న వ్యక్తే మన్మధరావని.

"మరి యశస్వి......" హరి అంటుండగానే

"వాళ్ళ గేంగ్ పట్టేశారు" అన్నాడతను.

అంతటి నిస్త్రాణలోనూ నానీకి బోధపడింది-యశస్వి తన కోసమే ఇలాంటి వూబిలో కూరుకుపోయాడని.

"అంకుల్!" నెమ్మదిగా పిలిచాడు "నే నెప్పుడూ నిజమే చెబుతా"

"అయితే....."

"నీకు నేను చచ్చిపోవడంకన్నా మరేమో రాందేవ్ అంకుల్ ఇచ్చిన రీలు కావాలిగా" మగతగా రెప్పలు వాలిపోతున్నాయి.

"మరేం.... యిస్తావా?"

"ఓ తప్పకుండా..... మరప్పుడు హరితాంటీని, యశస్వి అంకుల్‌ని ఇక్కడకు తీసుకురావాలన్న మాట" అన్నాడు.

"ఏంటీ?" విస్మయంగా అడిగాడు.

"ఒట్టంకుల్. వాళ్ళని తెస్తే అపుడు నిజంగా రీలు ఎక్కడుందో చెప్పేస్తాను"

ఆ తర్వాత నానీ సొమ్మసిల్లిపోయాడు.

హరి ఆలోచిస్తునాడు

సరిగ్గా ఇదే సమయంలో....

హరితని పూర్తిగా వివస్త్రని చేసిన అప్పారావు ముందు కసిగా నవ్వాడు.

తర్వాత పైకి తన్నుకొచ్చిన స్తనద్వయాన్ని, అఖండ సృష్టిని ప్రతి అణువులో దాచుకున్న వూరువుల కలయికని కాంక్షగా చూస్తూ ఆమె మీదికి ఒరుగుతున్నాడు.

సరిగ్గా అదే సమయంలో ఓ టేక్సీ గెస్ట్‌హౌస్ పోర్టికోలో ఆగింది. యశస్విని పట్టేయగలిగామన్న సంతోషంలో అప్పారావు అనుచరులు ఇక్కడ గమనించనిది యశస్వికి తోవలోనే స్పృహ కోల్పోయినట్టే నటించాడు తప్ప వారితో తలపడాలని ప్రయత్నించలేదు.

గెస్ట్ హౌస్ ద్వారం దాటేదాకా నిశ్శబ్దంగా వున్న యశస్వి ఒక్కసారిగా తనకు ఆసరా యిచ్చిన వ్యక్తుల్ని విదిలించుకున్నాడు.

వారు ఆ విస్మయంనుంచి తేరుకునేలోగానే బలాన్ని కూడగట్టుకోని కాలితో ఓ వ్యక్తి డొక్కలో తన్నాడు. సన్నని మూలుగుతో నేలకూలాడు మొదటి వ్యక్తి. జేబులోని స్ప్రింగ్ నైఫ్‌ని బయటకి తీయబోయిన మరో వ్యక్తి చేయి తన పాకెట్‌ని చేరకముందే ఫళుక్కుమంది.

ఈ హడావుడి అప్పారావు చెవులకి సోకి కొద్దిగా ఏకాగ్రతని తప్పించింది. ఆ అవకాశాన్ని జారవిడుచుకోలేదు హరిత. కుడికాలుని దగ్గరగా లాక్కుని శక్తినంతా ఉపయోగించి అప్పారావు రెండు కాళ్ళ మధ్య తన్నింది.

"అ....మ్మో.....చ....చ్చి....." అప్పారావు నేలపై తూలి మెలిదిరిగిపోయాడు. నొప్పి పొత్తి కడుపులోనుంచి నాడీ మండలందాకా వ్యాపించి "ర్రేయ్" అంటూ అరిచాడు గట్టిగా.

ఇప్పుడతను మృగమైపోయాడు. సరిగ్గా ఆ సమయంలో అక్కడ కొచ్చిన యశస్విని చుట్టేసుకున్న హరిత వెక్కి వెక్కి ఏడ్చేసింది.

క్షణంలో ప్రత్యర్థులు నలుగురు ఆరుగురయ్యారు. ఆరుమంది పదిమందిగా మారారు "వాడిని పొడిచెయ్యండి. దాన్ని ముక్కలుగా చీల్చేయండి" అప్పారావు ఆదేశిస్తున్నాడు.

చేతుల్లో సైకిల్ చెయిన్‌లతో, బరిసెలతో ఒక్కక్కరూ మూందుకొస్తుంటే హరితని పక్కకి జరిపి యశస్వి ఎలాంటి పరిస్థితినయినా ఎదుర్కోడానికన్నట్లు ఓ అడుగు ముందుకు వేశాడు.

మరో అరక్షణం ఆలస్యమయితే ఏమయ్యేవాడో! సరిగ్గా అప్పుడు లోపలికొచ్చాడో వ్యక్తి.

"సాబ్! రామసూరి డి.జి.పి. బసచేసిన గెస్ట్ హౌస్‌కి వెళ్ళాడు. నిద్రపోతున్న డి.జి.పిని లేపి చెపుతున్నాడు. ఏ సమయంలోనయినా వాళ్ళిక్కడికి రావచ్చు. అందుకే ఇలా...."

అప్పారావు ఎలర్టయిపోయాడు. రామసూరిని అనుసరించి అతడి కదలికల్ని ఎప్పటికప్పుడు చేరేయమని మనిషిని వుంచడమొకటి.

అప్పారావు ఒళ్లంతా స్వేదంతో తడిసిపోయింది..... డి.జిపి. స్వయంగా రంగంలోకి దిగాలని అక్కడికి రావడం తెలుసు. సిబ్బంది కోసం ఆగడు. తనే వ్య క్తి గతంగా ఎలాంటి వలయాల్లోకయినా చొచ్చుకుపోతుంటాడు.... ఇప్పుడు యశస్విని తీసుకురావడం గమనించి వుంటే బహుశా
రామసూరి అదే డి.జి.పి కి తెలియచేస్తూ వుండొచ్చు. అంతకుమించి
అర్థరాత్రివేళ అతడిని కలుసుకోవాలన్న అవసరం లేదు. ఏం చేయాలి?

అతడిలా సరిగ్గా ఆలోచిస్తున్న సమయంలోనే ఫోన్ రింగయ్యింది.
తన అనుచరుడికి సౌంజ్ఞ చేశాడు
రిసీవర్ అందుకోమన్నట్టుగా.

"హల్లో!" ఒక్క క్షణం విన్న అనుచరుడు "ఫోన్ హరి దగ్గర్నుంచి" అన్నాడు.

ఒక్క ఉదుటున ఫోన్ అందుకున్న అప్పారావు "చెప్పు-నేనే" అన్నాడు.

"ఏమిటి?"

"నానీ నా దగ్గరున్నాడు."

"నిజమా..... గుడ్" మనసు తేలికపడింది "మరి వాడ్ని లేపేశావా?"

"లేపేసేవాడ్నే. కాని ఆ ఫిల్మ్ రోల్ సంగతి వాడింకా బయటపెట్టడంలేదు."

"ఎక్కడుందో చెప్పాడా?"

"ఎంత చావగొడుతున్నా చెప్పనంటున్నాడు. పైగా ఓ షరతు పెట్టాడు."

"ఏమిటది?"

"యశస్వి, హరిత నీ దగ్గరున్నారటగా"

"ఆ..... అవును."

"వాళ్ళని తన దగ్గరకు తీసుకొస్తే ఎక్కడ దాచిందీ చెపుతాడట."

అప్పారావు అరిచాడు"గుంట నా కొడుకుని పీకపిసికి
బయటికి విసిరెయ్."

"అదంత కష్టంకాదు అప్పారావుగారు! కాని వాడు అది ఎవరి చేతికన్నా ఇచ్చుంటే మన కొంపలు మీ కొంప ముఖ్యంగా మునిగిపోతుంది. అయితే కానిచ్చేయమంటారా?".

"వద్దు... ఒక పనిచేద్దాం...." ఒక్క క్షణం ఆగాడు అప్పారావు. ఎలాగు డి.జి.పి గెస్ట్‌హౌస్‌కి వచ్చేట్టున్నాడు ఈలోగా బిచాణా ఎత్తేయక పోతే యశస్వి, హరితలూ రక్షింపబడతారు. పోనీ వాళ్లని లేపేద్దామన్నా అక్కడ నానీ షరతు పెట్టాడు.

"ఇప్పుడు నేను హరిత, యశస్విలతో నీ దగ్గరకొస్తాను. వున్న దెక్కడ...."

"దిల్‌షుక్‌నగర్ ఆరో మైలు రాయినుంచి లోపలికి వస్తే ఒక కిలోమీటర్ తర్వాత రావుఫ్ బిల్డింగ్.....".

మరోసారి మనం చేసుకున్నాడు "దిల్‌షుక్‌నగర్..... ఆరో మైలురాయి ఒక

కిలోమీటర్ లోపలికొస్తే రావూఫ్ బిల్డింగ్- సరే పదినిముషాల్లో వస్తున్నాను."